# ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

## ప్రవేశ ప్రకటన

**ప్రవేశ ప్రకటన నెం.04904/ఎకడమిక్-1/ఎ2/2012** **తేది:05-06-2012**

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయములో మరియు విశ్వవిద్యాలయంచే గుర్తింపు పొందిన ప్రైవేటు వ్యవసాయ పాలిటెక్నిక్‌లలో రెండు సంవత్సరముల వ్యవసాయం, విత్తన సాంకేతిక పరిజ్ఞానం పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు మరియు మూడు సంవత్సరముల డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సునకు 2012-13 విద్యా సంవత్సరంలో అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించబడును. అప్లికేషన్, ప్రాస్పెక్టస్ మరియు ఇతర వివరాలు వ్యవసాయ విశ్వవిద్యాలయ వెబ్‌సైటు www.angrau.net నుండి పొందగలరు. అన్ని వివరములతో పూర్తి చేసిన దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది:30-06-2012..

**అర్హత:**

1. పదవ తరగతి (ఎస్.ఎస్.సి) గాని తత్సమాన పరీక్ష యందు 5.0 గ్రేడు పాయింట్ ఏవరేజ్ ఆపైన, యస్.సి., ఎస్.టి.,అభ్యరులు 4.0 గ్రేడు పాయింట్ ఏవరేజ్ ఆపైన వచ్చిన అభ్యర్థులు దరఖాస్తు చేయుటకు అర్హులు. పదవ తరగతి కంపార్ట్‌మెంట్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు కూడా ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. 2011-2012 మరియు ముందు సంవత్సరములలో ప్యాసైన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకొనవచ్చును. వారికి వచ్చిన మార్కులు ప్రస్తుతం ఉన్న గ్రేడు పాయింట్ ఏవరేజ్‌లలోనికి మార్చి దరఖాస్తులో పొందుపరచవలయును.
2. గ్రామీణ ప్రాంతము (మున్సిపాలిటి పరిధిలో లేని ప్రాంతములోని పాఠశాలలందు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు కనీసం నాలుగు సంవత్సరములు చదివిన వారు మాత్రమే అర్హులు.
3. వయసు ఆగష్టు 31, 2012 నాటికి 15-22 సం॥ మధ్య ఉండవలయును
(31-08-1990 తరువాత మరియు 31-08-1997 లోపు జన్మించిన వారై ఉండాలి)
4. ఇంటర్మీడియట్, దానికంటే పై చదువులు చదివిన వారు అర్హులు కారు.

దరఖాస్తు మరియు ప్రాస్పెక్టస్‌లను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్: www.angrau.net ద్వారా పొంది, దరఖాస్తుతో పాటు ఏదైన జాతీయ బ్యాంకు నుండి Comptroller, ANGRAU, Rajendranagar, Hyderabad - 500 030 వారి పేర తీసుకున్న రూ.400/- క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్టు (యస్.సి., యస్.టి అభ్యర్థులకు రూ.200/-) జతచేసి, “రిజిస్ట్రారు, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, పరిపాలనా భవనం, రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500 030 వారికి ది.30-06-2012 సాయంత్రం 4.00 గం॥ లోపు చేరాలి. పోస్టల్ ఆర్డర్లుగానీ, మనీ ఆర్డర్లుగానీ స్వీకరించబడవు. గడువు తేదీ తరువాత చేరు దరఖాస్తులు గాని, తపాల జాప్యము వలన ఆలస్యముగా చేరు దరఖాస్తులు గాని ఎట్టి పరిస్థితులలోనూ అంగీకరించబడవు.

అర్హులైన అభ్యర్థుల జాబితా, వెబ్ కౌన్సిలింగ్ తేదీలను మరియు జరుగు ప్రదేశమును విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ నందు పొందుపరచబడును.

**గమనిక:** రాష్ట్రం నందు ఏ ప్రాంతములోనైనా ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రైవేట్ / యూనివర్సిటి పాలిటెక్నిక్‌లు గాని ప్రారంభించినచో ఈ ప్రకటననుద్దేశించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల జాబితా నుండి ఎంపిక చేసుకొనబడును..

**(డా॥ కె.వి.ఎస్.మీనాకుమారి)**
**రిజిస్ట్రారు**

**Contact Persons:**

Dr.G.Sravan Kumar, ACOE - 8790814469
Dr.Siva Shankar, Professor - 8008104874
Sri R.Nalamaharaju, JR - 9948521449
Sri V.Siva Shankara Rao - 9948242533
Sri U.Ravi Chandra - 8008104977
Sri P.Radha Krishna Murthy - 8008104978
Sri V.S.Prakasa Rao - 8008104979
Sri C.Krishna Reddy - 9573300510

# ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

## ప్రవేశ ప్రకటన

**ప్రవేశ ప్రకటన నెం.04904/ఎకడమిక్-1/ఎ2/2012** **తేది:05-06-2012**

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయములో మరియు విశ్వవిద్యాలయంచే గుర్తింపు పొందిన ప్రైవేటు వ్యవసాయ పాలిటెక్నిక్‌లలో రెండు సంవత్సరముల వ్యవసాయం, విత్తన సాంకేతిక పరిజ్ఞానం డిప్లొమా కోర్సులకు మరియు మూడు సంవత్సరముల డిప్లోమా ఇన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సునకు 2012-13 విద్యా సంవత్సరంలో అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించబడును. అప్లికేషన్, ప్రాస్పెక్టస్ మరియు ఇతర వివరాలు వ్యవసాయ విశ్వవిద్యాలయ వెబ్‌సైటు www.angrau.net నుండి పొందగలరు. అన్ని వివరములతో పూర్తి చేసిన దరఖాస్తులు చేరవలసిన ఆఖరు **తేది:30-06-2012**..

**డా॥ కె.వి.ఎస్.మీనాకుమారి**
**రిజిస్ట్రారు**